



తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ





తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 102 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ సోమవారం- 09 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## రాష్ట్రపతి కార్యక్రమంలో ఎలాంటి ప్రోటోకాల్ ఉల్లంఘన జరగలేదు



2

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనపై రాజకీయ రగడ
- ప్రోటోకాల్ ఉల్లంఘన లేదని స్పష్టం చేసిన సీఎం మమతా బెనర్జీ
- రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదని ఆరోపణ
- మమత రాజీనామా చేయాలని బీజేపీ నేతల డిమాండ్

## బ్లూ బుక్‘ నిబంధనలు

# పాటించలేదు

## బంగాల్ సర్కార్ కు కేంద్రం లేఖ

- రాష్ట్రపతి కార్యక్రమంలో ప్రోటోకాల్ లోపాలపై కేంద్రం తీవ్ర ఆక్షేపణ
- బ్లూ బుక్ నిబంధనలు ఉల్లంఘించారని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ
- సీఎం గైర్హాజరుపై రాష్ట్రపతి అసంతృప్తి




2 లో

ఢిల్లీ : బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరిగిన ప్రోటోకాల్ లోపాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో లోపాలను కేంద్రం సీరియస్‌గా తీసుకుంది. ఏర్పాట్లపై వివాదం నెలకొనడంతో కేంద్ర ప్రభుత్వం బంగాల్ ప్రభుత్వాన్ని వివరణ కోరింది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం

## ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని

# అవమానించింది బంగాల్ సర్కార్

- గిరిజన సమాజానికి చెందిన ముఖ్యమైన కార్యక్రమాన్ని టీఎంసీ బహిష్కరించిందని అన్న ప్రధాని
- అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందు తీవ్రంగా అవమానించిందని ఆరోపణ



వివరాలు 2లో..

ఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పందించారు. దిల్లీలోని పలు ప్రాజెక్టులను ప్రారంభించిన మోదీ, అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఒక రోజు ముందు బంగాల్ లోని టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రపతిని తీవ్రంగా అవమానించిందని ఆరోపించారు. ఒక్క ముర్మునే మాత్రమే కాకుండా దేశాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని మండిపడ్డారు. గిరిజన సమాజానికి చెందిన ముఖ్యమైన కార్యక్రమాన్ని టీఎంసీ బహిష్కరించిందని అన్నారు. రాష్ట్రపతికి గౌరవం ఇవ్వడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. సంతాల్ గిరిజన సమాజానికి ఆ వేడుక ఎంతో ప్రాధాన్యం కలిగినదని, రాష్ట్రపతి ముర్ము కూడా గిరిజన సమాజం నుంచే వచ్చిన నాయకురాలని గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమం పట్ల ఆమెకు ప్రత్యేక శ్రద్ధ ఉందని

## రైతు సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉంది



2

- రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.
- రైతు సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

మెదక్, మార్చి 8: రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈరోజు(ఆదివారం)మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతుల వసతి గృహాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ. 1.50000 కోట్లు కేటాయించారని ప్రస్తావించారు.

## త్వరలోనే తెలంగాణలో

# ఉచిత స్కూటీలు

- విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ
- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరఫున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. మిగతా..2లో

## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట

నేర్పు.. ఓర్పు.. విజయం.. మహిళల సొంతమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా పని చేస్తూ మహిళలు విజయాలు సాధిస్తున్నారన్నారు.



2 లో

హైదరాబాద్, మార్చి 08: నేర్పు.. ఓర్పు.. విజయం.. మహిళల సొంతమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా పని చేస్తూ మహిళలు విజయాలు సాధిస్తున్నారన్నారు. ఆదివారం నాడు బంజారాహిల్స్‌లోని కుమురం భీం ఆదివాసి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీతక్క ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలను ఈ సందర్భంగా వారు ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సెర్ప్ కుటుంబ సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారంభించు కున్నామన్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతోపాటు వైద్య ఆరోగ్య శాఖకు ఆమె ధన్యవాదాలు చెప్పారు.

## టీటీడీ కొనుగోళ్ల వ్యవస్థలో సంపూర్ణ ప్రక్షాళన - ‘డిజిటల్ ప్లాట్‌ఫాం‘తో కల్తీ, నాసిరకాలకు చెక్



సమీకృత డిజిటల్ ప్లాట్‌ఫాంను అభివృద్ధి చేసిన టీటీడీ

ఎక్కడా అవకతవకలకు తావులేకుండా నెయ్యి, దినుసుల కొనుగోళ్లు

ఇకపై ఏది కొనాలన్నా, విక్రయించాలన్నా ఈ ప్లాట్‌ఫాం ద్వారానే

అమరావతి : తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీ, నిత్యాన్నదానం కోసం వినియోగించే దినుసుల కొనుగోలు వ్యవస్థను టీటీడీ పూర్తిగా ప్రక్షాళించబోతోంది. గత ప్రభుత్వ హయాంలో వెలుగుచూసిన కల్తీ నెయ్యి, నాసిరకం దినుసుల కొనుగోళ్ల కుంభకోణం నేపథ్యంలో ఇకపై ఎక్కడా అవకతవకలకు తావులేకుండా, పూర్తి పారదర్శకంగా చేయాలని టీటీడీ నిర్ణయించింది. ఇందులో భాగంగా నాణ్యమైన సరకుల్ని సరైన ధరలకు కొనుగోలు చేసేందుకు ఒక సమీకృత డిజిటల్ ప్లాట్‌ఫాంను అభివృద్ధి చేసింది. సంవత్సరం పొడవునా టీటీడీకి ఏ రకం దినుసులు, అలాగే అవి ఎంత పరిమాణంలో కావాలి? ఎప్పుడు, ఎంత కొనాలి? ఎంత నిల్వ ఉంచుకోవాలనే పూర్తి మార్కెటింగ్ వ్యూహాన్ని రూపొందించుకునేందుకు మిగతా..2లో

## సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపు



సింగపూర్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఓ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి.

ఈ సంఘటన హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో శనివారం చోటుచేసుకుంది.

హైదరాబాద్, మార్చి 8: సింగపూర్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఓ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ సంఘటన హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో శనివారం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు మిగతా..2లో

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవేదన నన్ను కలచివేసింది



2

- డార్జిలింగ్ సంతాల్ సదస్సు నిర్వహణ తీరుపై పవన్ కల్యాణ్ స్పందన
- రాష్ట్రపతి ఆవేదన భరిత వ్యాఖ్యలు తనను బాధించాయన్న డిప్యూటీ సీఎం
- సొంత సదస్సుకే సంతాల్ ప్రజలు రాలేకపోవడం దురదృష్టకరం
- రాష్ట్రపతి పర్యటనను హుందాగా నిర్వహించడంలో అధికార యంత్రాంగం విఫలం

అమరావతి : పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో జరిగిన ‘అంతర్జాతీయ సంతాల్ సదస్సు‘ నిర్వహణ తీరు,

## పాలమూరు ప్రాంత సాగునీటి

# ప్రాజెక్టులకు వేగం

## సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక చర్యలు

- పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును 20 నెలల్లో పూర్తి చేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి



హైదరాబాద్, మార్చి 8: (వార్త నిర్భయం) పాలమూరు ప్రాంతానికి చెందిన ముఖ్య సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి రైతులకు త్వరగా సాగునీటి ప్రయోజనాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర సాగునీటి, సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం నిర్వహించిన సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించగా, ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను వచ్చే 20 నెలల్లో పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, మిగతా..2లో

## ఆకాశంలో సగం కాదు...

# నింగీ నేలా మీరే

## మహిళలకు నారా లోకేశ్ శుభాకాంక్షలు

- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేశ్
- ఎన్టీఆర్ ఆస్తిహక్కు కల్పిస్తే చంద్రబాబు పొదుపు సంఘాలు తెచ్చారని వెల్లడి
- పిల్లల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావు నియామకం
- ఆడపిల్లలా ఏడవొద్దు.. గాజులు తొడుక్కోలేదు వంటి మాటలు మాట్లాడటం తప్పే
- సినిమాల్లో మహిళలను కించపరిచేలా ఉంటే ఊరుకోనని హెచ్చరిక



2 లో

# 70వ రోజు జరుగుతున్న నిరసన మీ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నించే

గొల్లపల్లి చీర్కపల్లి ప్రజల కన్నీటి చుక్కలకు సమాధానం

ఏదుల మండలం మార్చి 08 (వార్త నిర్భయం ) ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న ఈ రిజర్వాయర్ యొక్కధర్నా రైతులు యొక్క ఆవేదనప్రజా వ్యతిరేక పాలనపై గళం నిమ్మకు నీరెత్తినట్లు 70 రోజులుగా రైతులు, పేద ప్రజలు రోడ్ల మీద ఎండకు ఎండి పోరాటం చేస్తుంటే, కనీసం వచ్చి పలకరించే తీరిక కూడా లేదా.ఓట్ల కోసం కాళ్లు మొక్కినప్పుడు ఉన్న ప్రేమ.ఇప్పుడు సమస్యల్లో ఉన్నప్పుడు ఎక్కడికి పోయింది.ఇది ఎలా ప్రజా పాలన అవుతుంది. పనికిమాలిన సన్నాసుల దద్దమ్మ పాలన అవుతుంది కానీ.పదవి ప్రజల కోసం కాదా.క్షేత్రస్థాయిలో ప్రజల కన్నీళ్లు తుడవడంలోనే నాయకత్వం ఉంటుంది. 70 రోజులు అంటే ఒక యుద్ధం జరిగినంత కాలం. ఇంత జరుగుతున్నా మీ మౌనం వెనుక అర్థం ఏమిటి.కమీషన్ల కక్కుర్తి తప్పా రైతుల ఆవేదన పరిగణలోకి



తీసుకోరా. కడుపుకు అన్నమే తింటున్నారా లేక ఇంకేదైనా.గొల్లపల్లి, చీర్కపల్లి ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన పాపనికి ప్రజలను, రైతులను నిర్వాసితులుగా మార్చి, వారి ఆవేదనను పట్టించుకోకుండా కాలక్షేపం చేయడం మీ అహంకారానికి నిదర్శనం.ప్రజలు గుర్తిస్తున్నారు. జాగ్రత్త.అధికారం శాశ్వతం కాదు. ప్రజల గోస తగిలితే ఏ రాజకీయ నాయకుడూ బాగుపడలేదు. చీర్కపల్లి, గొల్లపల్లి ప్రజల కన్నీటి



చుక్కలకు సమాధానం చెప్పాల్సిన రోజు దగ్గరలోనే ఉంది.ఎమ్మెల్యే ఏసీ గదులను దాటొచ్చి ఎండలో కాలుతున్న రైతులకు సమాధానం చెప్పాలి.ఇప్పటికైనా మొండివైఖరి వీడి, వారి వద్దకు వెళ్లి హామీ ఇవ్వకపోతే.ఈ 70 రోజుల నిరసన రేపు మీ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నించే ఉద్యమంగా మారుతుంది జాగ్రత్త. జై జవాన్ జై కిసాన్

# చట్టసభల్లో సగం సీట్లతోనే సాధికారత.

**ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ**

**మాజీ సర్పంచ్ కళావతమ్మ.**

వనపర్తి ప్రతినిధి మార్చి 8 (వార్త నిర్భయం)చట్టసభల్లో సగం సీట్లు రిజర్వేషన్ తో మహిళా సాధికారత హక్కుల సాధన సాధ్యమని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా గౌరవాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ , జిల్లా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కృష్ణవేణి, పట్టణ కన్వీన జయమ్మ ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ బాధ్యురాలు చిన్నమ్మ థామస్అన్నారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళావతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహిళా నేతలు, ప్రభుత్వ టీచర్లు, అంగన్వాడి టీచర్లను శాలువాలతో సత్కరించారు. ఆకాశంలో సగం భూమిలో సగం అని పాలకులు చెబుతున్నారని, అధికారంలో సగం కోసం మాత్రం చట్టాలు చేయటం లేదన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన అమలు చేయటం లేదన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. బాలికలు మహిళలు నిత్యం ఎక్కడ ఒకచోట అత్యాచారాలు హత్యకు గురవుతున్నారు. చిన్నపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. శిక్షలు సరిగా పడకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయన్నారు. కఠిన చట్టాలను తేవాలన్నారు. చట్టసభల్లో సగం సీట్ ఇస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. సమాజంలో స్త్రీ పాత్ర కీలకమైంది అన్నారు. స్త్రీ శక్తి స్వరూపిణి అని చెబుతున్న న్యాయం చేయటం లేదన్నారు. స్త్రీకి స్త్రీయే శత్రువుగా మారు తుందని అవిద్యనే కారణమన్నారు. వరకట్న దురాచారం, వరకట్న దురాచార హత్యలకు అడ్డుకట్ట వెయ్యాలన్నారు. మహిళల వివక్ష తొలగాలు ఉన్నారు. జిల్లా అధ్యక్షురాలు కృష్ణ వేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, టీచర్లు భాగ్య, శాంతాబాయి,




జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. పలువురు పాటలు పాడిన కొందరు కవితలు వినిపించారు. కేతేపల్లి పంచాయతీ వార్డు మెంబర్లు లక్ష్మి, కురుమమ్మ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, పానగల్ మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, మాజీ కార్యదర్శి శివకుమార్,ఏ ఐ పి ఎస్ ఓ జిల్లా కన్వీనర్ శివ, వంశీ, రమణ, నరసింహ శెట్టి చిన్నమ్మథామసై పాల్గొన్నారు

# గ్రామ పరిసరాల పరిశుభ్రతే ప్రభుత్వ లక్ష్యం:

**సర్పంచ్ శివకుమార్, ఎంపిడిఓ లక్ష్మి నరసింహ**

చిన్న చింతకుంట మార్చి 8 ( వార్త నిర్భయం ); తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక గా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పర్ది పూర్ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ తెలుగు శివకుమార్, సిసి కుంట ఎంపీడీవో లక్ష్మి నరసింహ పర్యటించారు. వార్డులలోని పలు కాలనీలలో తిరుగుతూ పారిశుద్ధ పనులను వారు స్వయంగా పర్యవేక్షించారు. గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం ఫరీద్పూర్ గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలను పరిశుభ్రముగాశ్రీ ఉంచుకోవడమే ఈ ప్రగతి ప్రణాళిక ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ కాలనీలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యనీ



కాపాడుకోవచ్చు అని తెలిపారు. గ్రామ సిబ్బంది వార్డులలో పర్యటించి ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కురుమన్న , అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, ఆశా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా



గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద నుండి తడి చెత్త మరియు పొడి చెత్తను వేర్వేరుగా సేకరించారు.సేకరించిన చెత్తను గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్‌లో వేయించి, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేసే ప్రక్రియను చేపట్టారు. అదేవిధంగా గ్రామంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచార కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో మహిళలపై అత్యాచారాలు దౌర్జన్యాలు పెరిగాయి.

**మనువాద సంస్కృతిని ప్రతిఘటించాలి.**

**మనధర్మశాస్త్రం చెప్తుంది. ఆర్ఎస్ఎస్, బిజెపి తూచా పాటిస్తుంది.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. లక్ష్మి.**

వనపర్తి ప్రతినిధి మార్చి 8 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభ సిపిఎం నాయకులు ఉమా అధ్యక్షతన నిర్వహించారు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. మనువాద సంస్కృతిని ప్రతిఘటించాలని, లింగ సమానత్వం కోసం, గౌరవంగా బ్రతికే హక్కు కోసం, రాజ్యాంగ హక్కులు, పౌర హక్కులు అందరికీ అందుబాటులో ఉండడం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ బిజెపి మనువాద సంస్కృతిని తెస్తుందని బాలిక చిన్ననాడు తండ్రి ఆధీనంలో పెరగాలని, పెద్దగా అయ్యాక భర్త ఆధీనంలో పెరగాలని, వృద్ధాప్యంలో కొడుకు ఆధీనంలో ఉండాలని మనధర్మశాస్త్రం చెప్తుంది. ఆర్ఎస్ఎస్, బిజెపి తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రయత్నిస్తుంది. దీనిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. స్త్రీ స్వతంత్రంగా జీవించాలని ఎవరిపై ఆధారపడాల్సిన అవసరం లేదని అన్నారు. స్త్రీలపై హత్యలు, అత్యాచారాలు దౌర్జన్యాలు పెరిగాయని బిజెపి పాలనలో రోజురోజుకు పెరుగుతున్నాయని 20 నిమిషాలకు ఒక స్త్రీపై అత్యాచారం జరుగుతున్నదని విమర్శించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రోజుకు సగటున పదిమంది దళిత మహిళలు అత్యాచారానికి గురవుతున్నారని వారిలో అనేక మంది హత్యకు గురవుతున్నారని అన్నారు. హత్రాసు కేసు దీనికి ఉదాహరణ అని ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం దళిత మహిళపై అగ్రవర్ణాలకు చెందిన నలుగురు పురుషులు అత్యాచారం చేసి నాలిక కోసి హత్య చేసి కనీసం శవాన్ని కూడా తల్లిదండ్రులకు ఇవ్వకుండా చేసిన నరరూప రాక్షసుల ప్రభుత్వమని విమర్శించారు.బిల్ కిస్ భాను కేసులో శిక్ష పడ్డ 11 మందిని గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది. జైలు నుండి బయటకు వచ్చినప్పుడు వారిని సంస్కార బ్రాహ్మణులు అని అభివర్ణిస్తూ స్వాగతం పలికారు. మను స్మృతి ప్రకారం




వారంతా హింసాత్మక చర్యలకు పాల్పడిన తేలికపాటి శిక్షకు మాత్రమే అర్హులు అని అంటున్నారు.ఇలాంటి అనేక ఘటనలు స్త్రీలపై జరుగుతున్నాయని నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో దళితులు, రజకులపై దాడి చేసి అగ్రవర్ణాల వారు 8 మంది రెండు నెలల పసిపాపను కాలుతో తన్ని ప్రాణాలు తీశారని విమర్శించారు. ఇప్పటికైనా మహిళలు పురుషులు అనే తేడా లేకుండా లింగ సమానత్వం కోసం ఉద్యమించాలని మనధర్మ శాస్త్రాన్ని వెనక్కి కొట్టాలని బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో మహిళా సంఘం నాయకులు నారమ్మ, భాగ్యమ్మ,బాల కి ష్టమ్మ, లలిత, గౌరి, చెన్నమ్మ, రక్షిత,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# గుడిబండ సర్పంచ్ గా బి నర్సింలు,

**సేవ చేసే తపన, సేవలు అందించాలన్న తాపత్రయం**



దేవరకద్ర మార్చ్ 8 వార్త నిర్భయం : – గుడిబండ సర్పంచ్ గా సేవ చేసే తపన సేవలందించాలన్న తాపత్రయం కలిగి ఉండడం గమన హర్షం. దేవరకద్ర మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికైన నాటి నుంచి గ్రామానికి సేవ చేయాలని తపన సేవలందించాలని తాపత్రయంతో గ్రామ సర్పంచ్ బి నర్సింహులు ముందుకు సాగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ అడగగా ప్రపంచంలో సేవను మించిన గొప్ప కార్యక్రమం మరొకటి ఉండదని, నన్ను నమ్మి నాకు అధికారం అందించిన గ్రామ ప్రజలకు నా వంతుగా గ్రామంలోనీ ప్రజలకు ఎప్పుడూ గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉంటానాని తెలిపారు. గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా, రోడ్లు డ్రైనేజీ అండర్ డ్రైనేజీ పనులను చేపడుతూ, గ్రామంలో విద్య ప్రమాణాలు, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు దాదాపుగా పూర్తి చేయించడంలో నాకు సహకరిస్తున్న మాకు సహకారం అందిస్తున్న దేవరకద్ర



ఎమ్మెల్యే జిఎంఆర్ ఆశీర్వాదం గ్రామంలోని గ్రామస్తుల సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పించడంలో సహాయ సహకారాలు అందిస్తున్న మా గ్రామ పెద్దల సహకారంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. గ్రామంలో గ్రామానికి సంబంధించిన ఒక్కొక్కటిగా పనులు పూర్తి చేయాలని తపన తాపత్రయం ఉందని ఇందుకు గ్రామస్తుల సహకారం సంపూర్ణంగా అందిస్తున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు అన్నిరంగంలో పురోగతి సాధించాలి.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.**

**ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో మహిళా సిబ్బందికి సన్మానం.**

**ఆత్మకూర్ సిఐ శివకుమార్ ఎస్సై జయన్న.**




ఆత్మకూర్ మార్చి 8 (వార్తా నిర్భయం)


ఆత్మకూర్ మండలం కేంద్రంలో ఆదివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ సందర్భంగా మహిళా సిబ్బంది సీఐ శివకుమార్ ఎస్ఐ జయన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగంలో అభివృద్ధి చెందాలని రాబోయే రోజుల్లో మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్య పరంగా ఉద్యోగపరంగా అన్నిరంగంలో మహిళలు పురోగతి సాధించాలని ఈ సందర్భంగా కోరారు అనంతరం పోలీస్ స్టేషన్లో ఉన్న మహిళా సిబ్బందికి సీఐ శివకుమార్ ఎస్ఐ జయన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ సంకల్పం.

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి**

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పరిటాల.**



వనపర్తి ప్రతినిధి మార్చి 8 (వార్త నిర్భయం)

తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి స్వయం సమృద్ధి చెందడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సంకల్ప దీక్షతో సాధికారత దిశగా ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అభివర్ణించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అత్యంత వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం రాబోయే రోజుల్లో మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# మహిళల సాధికారతే సమాజ పురోగతికి ఆధారం

## మహబూబ్నగర్ జిల్లా జెడ్పి సీఈఓ వెంకట్ రెడ్డి



దేవరకద్ర వార్త నిర్భయం : – మహిళల సాధికారతే సమాజ పురోగతికి ఆధారమని మహ బూబ్నగర్ జిల్లా జడ్పీ సీఈవో వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర మండల పరిధిలోని గురకొండ గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత తడి చెత్త పొడి చెత్త కార్యక్రమంలో భాగంగా జడ్పిసిఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జడ్పీ సీఈవో వెంకటరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీ ఓ వెంకట్ రాములు గ్రామ సర్పంచ్ చిన్నమ్మ ఉషనప్ప లను మహిళా సంఘాల అధ్యక్షులను సభ్యులను గ్రామపంచాయతీ మహిళ సిబ్బంది కార్మిక మహిళలను శాలువ కప్పి ఘనంగా సత్కరించి మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. విద్య, సేవా రంగాలు, సామాజిక, రాజకీయ, కార్యక్రమాలలో మహిళలు ముందంజలో నిలుస్తూ సమాజానికి స్ఫూర్తిగా మారుతున్నారని తెలిపారు.మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు, భద్రత కల్పించడం ద్వారా సమాజం మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రతి మహిళమణులు ఆనందం, ఆరోగ్యం విజయాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# అంతర్ జాతీయ ఎం బి సీయోను

## చర్చిలో ఘనంగా మహిళ దినోత్సవం





చిన్న చింతకుంట మార్చి 8 ( వార్త నిర్భయం); చిన్న చింతకుంట యం.బి.సీయోను చర్చి లో ఆదివారం ఆరాధన కార్యక్రమం అనంతరం అంతర్ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పాస్టరమ్మ ఎ.ఎస్.జెమిమా గిద్యోన్ ని, వృద్ధ స్త్రీ లను సంఘ కాపరి, చైర్మన్, కౌన్సిల్ వారు స్త్రీ కమిటీ ఆధ్వర్యంలో శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సంఘ కౌన్సిల్ వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తున్నారు అని అన్నారు ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలో కాలానుగుణంగా చైతన్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం బి సీయోను చర్చి కౌన్సిల్ పెద్దలు స్త్రీల కౌన్సిల్ పెద్దలు యూత్ కౌన్సిల్ యూత్ వార్ పాల్గొన్నారు.

# సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రంలో మహిళా దినోత్సవం

సూర్యాపేట బ్యూరో మార్చి 8 వార్త నిర్భయం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో సంత్ నిరంకార్ సంస్థ జిల్లా అధ్యక్షురాలు కడారి సరళ, ఇంటి తోట నిర్వహిస్తూ ఎన్నో ప్రశంస పత్రాలు, అవార్డులు అందుకున్న నల్లపాటి మమత,నరేంద్రుని హైమావతి, యోగా శిక్షకురాలు కట్ట మమత లను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా యోగా గురువు చాడ పాపిరెడ్డి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక వ్యక్తి జీవితంలో స్త్రీ చాలా పాత్రలు పోషిస్తుందన్నారు. తల్లి మొదలు చెల్లి,భార్య, గురువు ఇలా ఎన్నో బాధ్యతలను ఆమె అలవోక గా చేయగలదు అన్నారు. ఓవైపు ఇంటిని చక్కబెడుతూనే మరోవైపు సంఘం లోనూ ఎన్నో రోల్స్ పోషిస్తుందనీ,మగవారికి సమానంగా అన్ని రంగాల్లో టీచర్, ఇంజనీర్, పైలెట్ వంటి బాధ్యతలను కూడా ఆమె స్వీకరించి 100 శాతం న్యాయం చేస్తుందన్నారు. నేటి కాలంలో స్త్రీలు సాధించిన విజయాలు నిజంగా ఆకాశా నంటాయి. వీటన్నిటికీ ప్రతికగా ప్రపంచంలోని మహిళల కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటు న్నారనీ, గతంలో కంటే నేటి తరంలో రోజు రోజుకు మహిళలు ముందుకు సాగుతున్నారు అని తెలిపారు.మహిళలు సాధించిన రోజున వారి విజయాలకు ప్రతీకగా వారిని గౌరవించే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు అని తెలిపారు. మహిళ లందరూ



ఆరోగ్యంగా ఆనందంగా నవ్వుతూ నవ్విస్తూ ఆయురారోగ్యాలతోటి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగా సాధకులు పాల్వాయి పద్మ, రజిత, సుజాత, శ్రీదేవి, గోరంట్ల శారద,ధనలక్ష్మి, దివ్య, పద్మ, సరిత, మంజుల, చాడ లక్ష్మి, సామ్రాజ్యం, అనిత, విజయ, జ్యోతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మూడు శాతం లేనోళ్ళు రాష్ట్రాన్ని పాలిస్తున్నరు!

**ఆధిపత్య వర్గాల పాలనలో బహుజనుల బ్రతుకులు ఆగం.**

**90శాతం ఉన్న బహుజనులకు అధికారం రావాలే.**

**మార్చి 15న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి.**

బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

నారాయణపేట /ధన్వాడ మార్చి 8 (వార్త నిర్భయం) ఆధిపత్య కుల వర్గాల పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాల ప్రజల జీవితాలు ఆగమయ్యాయని బహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు.ఆదివారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు శాతం లేనోళ్ళు తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తూ 90 శాతం ఉన్న బహుజన కులాల ప్రజలను అణచివేస్తున్నారని దుయ్యబట్టారు. బహుజన రాజ్యంలో లోనే బీసీ, ఎస్సీ,ఎస్టీ కులాల బ్రతుకులు మారుతాయన్నారు.కొందరి చేతుల్లో ఉన్న అధికారాన్ని అందరికీ పంచాలన్నదే బీఎస్పీ నినాదమన్నారు.తెలంగాణలో దొరల గడీలను కూల్చడమే లక్ష్యంగా మార్చి 15వ తేదీన హైదరాబాద్ లోని బడంగ్ పేట్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ



కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్,ధన్వాడ మండల అధ్యక్షులు రవి యాదవ్,బీఎస్పీ నాయకులు వెంకటన్న ముదిరాజ్,అజయ్ కుమార్,పాల్గొన్నారు

# చెత్త వేర్వేరుగా ఇవ్వాలి : చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది

**౹46వ వార్డులో వ్యర్థాల సేకరణ విధానం పరిశీలన**

**ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన**

సూర్యాపేట బ్యూరో మార్చి 8 వార్త నిర్భయం

'పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఇంటి నుంచి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి ఇవ్వాలి" అని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది తెలిపారు.ఆదివారం స్థానిక 46వ వార్డులో ఇంటింటికీ వ్యర్థాల సేకరణ, చెత్తను సెగ్రిగేషన్ విధానంలో ఎలా అందజేస్తున్నారో ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలుపై స్థానిక నివాసితులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భం గా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు. ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి మున్సిపల్ కార్మికులకు




అందజేస్తే వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందని చెప్పారు.అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో పరిశుభ్రత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత-లక్ష్మాది



తెలిపారు.మహిళా దినోత్సవం సందర్భంగా చైర్మెన్ కి వార్డులోని చిన్నారి గ్రీటింగ్ కార్డు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం పలువురిని ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో... . ఇఇ కిరణ్ కుమార్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు

# శ్రీకృష్ణ జెంట్స్ షో రూమ్ ప్రారంభం



సూర్యాపేట బ్యూరో మార్చి 8 వార్త నిర్భయం సూర్యాపేట: శ్రీకృష్ణ జెంట్స్ షో రూమ్ ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పోగుల కృష్ణమూర్తి, పోగుల శ్రీనాథ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ జెంట్స్ షోరూమ్ ను ఆదివారం వారు ప్రారంభించి మాట్లాడారు.పురుషులకు షర్ట్స్, పాయింట్స్, సంబంధించిన అన్ని రకాల నాణ్యమైన కంపెనీలవి తమ దగ్గర లభ్యమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో జానకి రామ్ రెడ్డి, అంతటి రాములు, ఆకుల సుమన్, ప్రసాద్, గొడ్డేటి సైదులు, కొండూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మోడీ సంక్షేమ పథకాల వల్ల మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు.

వనపర్తి ప్రతినిధి మార్చి 8 (వార్త నిర్భయం)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను మరియు మున్సిపల్ ఎలక్షన్లో పోటీ చేసిన మహిళ అభ్యర్థులను సన్మానించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో ముందున్నారని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల వల్ల నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మోడీ గారు బేటి పడావో బేటి బచావో యోజన ముద్ర లోన్స్, డ్రోన్ దీదీ మరియు 14 సంవత్సరాల బాలికల కోసం సర్వేకల్ క్యాన్సర్ నివారణ నిమిత్తం ఉచిత టీకాలను దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తూ మహిళల ఆరోగ్య అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసు కొచ్చారని నారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వి వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళా మణులను ఘనంగా సన్మా నించడం జరిగింది ఆర్డీఎస్ సంస్థ ద్వారా గ్రామీణప్రాంతాల్లో సేవలంది స్తున్న చిన్నమ్మ తామస్ , సఖి కేంద్రం శ్రీలక్ష్మి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సుకన్య, , రిటైర్డ్ ఉపాధ్యాయురాలు సునీతా రాణి, డెంటల్ డాక్టర్ శ్వేత, లీగల్ సెల్ ద్వారా సేవలందిస్తున్న విజయలక్ష్మి, ను సన్మానించడం జరిగింది .కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డిప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు వారణాసి కల్పన రాష్ట్ర నాయకులు కేతూరి బుడ్డన్న జిల్లా కోశాధికారి కుమారస్వామి మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు అలివేలమ్మ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పద్మమ్మ మాజీ ఉపాధ్యక్షురాలు



సుమిత్రమ్మ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కవిత, తాజా మున్సిపల్ ఎన్నికల్లో కంటెస్టెంట్ అభ్యర్థులు శ్రీమతి సత్య తిరుపతి యాదవ్ శ్రీమతి దంతాజు కాంచన శ్రీమతి చిన్నమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

సూర్యాపేట బ్యూరో మార్చి 8 వార్త నిర్భయం

ఎన్ హెచ్ ఆర్ సి డిస్టిక్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన ఇన్ని రోజులైనా కూడా గాంధీ గారి కల్లలు ఎక్కడ నెరవేరరుతున్నాయి మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ లేదు ఎవరైనా తప్పు చేస్తే వారిని ఉరితీయాలని ప్రభుత్వానికి తెలియజేస్తునం మేము మహిళలము కాదు అది శక్తులమని ఒక మహిళా ఎప్పుడు నిర్ణయం తీసుకుంటాదో అప్పుడే మేము మహిళా దినోత్సవం జరుపుకుంటాం. మాకంటూ ఒక గౌరవం ముందుండి మాకు ఈ శిక్షణ ద్వారా మీకు రక్షణ



కలుగుతుందని, మాకు ఒక అన్న, లాగా ఒక తండ్రి లాగా చెప్తున్నా సీనియర్ అడ్వొకేటర్ గుంటూరు మధు మేము హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాము.



# శాసనసభ ప్రాంగణంలో మండలి భవనం ప్రారంభం.



హైదరాబాద్ మార్చి 8 (వార్తా నిర్ణయం) హైదరాబాద్ చారిత్రక శాసనసభ ప్రాంగణంలో పునరుద్ధరించిన శాసనమండలి భవనాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి శాసనమండలి భవనాన్ని ప్రారంభించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మహమ్మద్ అజహరుద్దీన్ తో పాటు ప్రభుత్వ సలహాదారులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మండలిలో ముఖ్యమంత్రి గారి కార్యాలయంలో రేవంత్ రెడ్డి పూజ నిర్వహించారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుల్లురి సుమత్.**



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 8 (వార్తా నిర్భయం) అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు 18వ డివిజన్లో ఘనంగా నిర్వహించారు...వరంగల్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ 18వ డివిజన్ లోని తెలంగాణ జన్షన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ కుల్లురి సుమత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ తాళ్ల ఉమాదేవి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళ కు షల్వాల తొ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి కుల్లురి సుమత్. ఈ సందర్భంగా మీడియా తొ మాట్లాడుతూ మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ మహిళా నాయకులు తాళ ఉమాదేవి. యండి రెహన. భాగ్య. జౌతి. నిర్మల. మైనారిటీ నాయకులు యండి రియాజ్. యండి యాసిన్. రాజు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సహకారంతోనే పరిశుభ్రత సాధ్యం

## మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి




దేవరకద్ర మార్చి 8 వార్త నిర్భయం : - ప్రజల సహకారంతోనే పరిశుభ్రత సాధ్యమని దేవరకద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక పేరుతో ప్రభుత్వం ప్రారంభించిన 99 రోజుల కార్యక్రమాన్ని 5,6,11 వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు ప్రజలు తనపై విశ్వాసం ఉంచి అవకాశం ఇచ్చారని వారిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వార్డులలో సమస్యలను పరిష్కరిస్తానని వారన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి చెత్తను చెత్త బండిలోనే వేయాలన్నారు. ప్రజల సహకారంతోనే మున్సిపాలిటీ పారిశుధ్యాన్ని సమర్థంగా నిర్వహించడం సాధ్యమవుతుందని అన్నారు. వచ్చేది వేసవి కాలం కాబట్టి మున్సిపాలిటీ ద్వారా సరఫరా చేసే మిషన్ భగీరథ నీటిని వృథా చేయవద్దని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి కౌన్సిలర్ దొబ్బలి అంజలి, గోపి మాధవి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజేష్ శంకర్ వర్క్ ఇన్స్పెక్టర్ శశి కుమార్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, వార్డు ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాలుగోన్నారు.

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి



జడ్చర్ల మార్చి 08 వార్త నిర్భయం జడ్చర్ల పట్టణ పరిధిలోని ఖవ్వతుల్ ఇస్లాం మజీద్ 24 వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ముస్లీంలతో కలిసి ఉపవాస దీక్ష ముగింపులో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఉపావాస దీక్షలు దైవ ప్రార్ధనలు నిర్వహించి గొప్ప విషయమని అన్నారు, రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు ఉండాలని ప్రార్థనలు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,రాంమోహన్, వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్,టౌన్ అధ్యక్షుడు పిట్టల మురళి, శంకర్ నాయక్, ఇర్ఫాన్.ఇంతియజ్,ముఖీద్, అజహరుద్దీన్.కరాటే శ్రీను,తహేర్ ,తదితరులు పాల్గొన్నారు